# పద్మ వంశి



ధ్యానయోగ పద్యకావ్యము


పాలపర్తి శ్యామలానంద ప్రసాద్
M.A., Ph.D.(Tel.), M.A., Ph.D.(San.)



శ్రీ లలితా త్రిపురసుందరీ ధార్మికపరిషత్
విజయవాడ -12.

# పద్మవంశి

(ధ్యానయోగ పద్యకావ్యం)

రచన :

**పాలపర్తి శ్యామలానందప్రసాద్**

ప్రచురణ :

**శ్రీ లలితా త్రిపుర సుందరీ ధార్మిక పరిషత్**

**విజయవాడ-12**

# పద్మవంశి (ధ్యానయోగ పద్యకావ్యం)

ముద్రణ :

శ్రీ విజయనామ సంవత్సర

శంకర జయంతి

15-05-2013

వెల : రూ. 48/-

$ 5

రచన :

**పాలపర్తి శ్యామలానంద ప్రసాద్**

ప్రతులు :

**శ్రీ లలితా త్రిపుర సుందరీ ధార్మిక పరిషత్**

డోర్ నెం. 76-8/1-28, లలితానగర్,

భవానీపురం, విజయవాడ - 520 012.

ఫోన్ : 0866-2414322, సెల్ : 9440346287, 9848317901

# 'వంశి'వృక్షం

ఈ **'పద్మవంశి'** నా పదిహేనవ ఏట రచించిన లఘుకావ్యం (1972). సనాతన సారథిలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారు చెప్పిన కథ చదివాను. దానిని కావ్యంగా వ్రాయాలనిపించింది. అప్పటికే పద్యరచన, విశ్వనాథవారి సృజన కాస్త వంట పట్టాయి. తరచు వారి సాన్నిధ్యం లభిస్తోంది. నేషనల్ బుక్‌ట్రస్ట్‌వారు విశ్వనాథవారి సంపాదకత్వంలో ప్రచురించిన 'తెలుగుకవితాసంపుటి'లో నా కవితకు చోటు దొరికింది. ఆ ఆనందంలో కావ్యరచన చేయాలనిపించింది. ఇది వ్రాసి మీసాలు వచ్చినంత పొంగిపోయాను. ఛందోవ్యాకరణాలంకారాల సవరణలు కొన్ని ఇప్పటి వ్యుత్పన్నత ప్రకారం చేయవచ్చుగాని అప్పటి నేను అలాగే కనపడాలని యథాతథంగా వెలుగులోకి తెస్తున్నాను. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వారి ఆహ్వానంతో కలిగిన ఉత్సాహమే దానికి కారణం వారికి నా కృతజ్ఞతలు. 19వ తానామహాసభలలో (డల్లాస్) ఈ కావ్యావిష్కరణ జరగటం విశేషం.

మా దివిసీమను దివ్యసీమగా చెయ్యాలనే కార్యదీక్షతో నిరాడంబరంగా చెరగని చిరునవ్వుతో, మల్లెపువ్వులాంటి ఖద్దరు వస్త్రధారణతో వెలుగొందే ప్రియతమనాయకుడు, తెలుగుభాష, సంస్కృతిపరిరక్షణ బృహత్ప్రణాళికగా ప్రపంచంలోని తెలుగు వారందరినీ ఏకం చేసిన క్రాంతదర్శి మాన్యమహోదయులు శ్రీమండలి వెంకటకృష్ణారావు గారు పిల్లల్లో కళలను గుర్తించి ప్రోత్సహించేవారు. ఆయన జపాన్ వెళ్లి వచ్చిన సందర్భంగా జరిగిన సభలో వారిపై ఒకపద్యం వ్రాసి ప్రియమిత్రులు శ్రీ బుద్ధప్రసాద్ ప్రోత్సహంతో చదివాను. కృష్ణారావుగారు వాత్సల్యంతో ఆ కాగితం మీద శుభాకాంక్షలతో సంతకం చేసి ఇచ్చారు. అప్పటి నుంచి వారి దగ్గర నాకు చనువు ఏర్పడింది.

1977 నవంబరు 19న దివిసీమను ఉప్పెన తీవ్రంగా నష్టపరించింది. ఆ సమయంలో మండలివారు అంతటా తానే అయి మారుమూలప్రాంతాలకు కూడా వెళ్లి అందించిన సేవలు ప్రత్యక్షంగా చూశాను. రాళ్లవానలో గోవర్ధన పర్వతాన్ని చిటికెనవ్రేలితో పైకెత్తి గోగోపగోపికలను కాపాడిన శ్రీ కృష్ణుని వలె కృష్ణారావుగారు దివిసీమ ప్రజలకు ధైర్యం చెప్పి ఓదార్చి పరిరక్షణకు నడుంబిగించారు. ప్రపంచం మొత్తం ఆశ్చర్యపడే విధంగా సమన్వయపరిచారు. ఈ కావ్యంలో కథ అదే కనుక దీనిని శ్రీమండలి వెంకట కృష్ణారావు గారికి అంకితం ఇవ్వాలని ఆనాడే అనుకున్నాను. ఇప్పటికి ఇవ్వగలుగుతున్నాను. ఊర్ధ్వలోకాల నుండి ఆయన స్వీకరించి ఆశీర్వదిస్తారు. మా నాన్నగారు "సంస్కృతంమాష్టారు" శ్రీపాలపర్తి వెంకట సుబ్బారావుగారు, గురువర్యులు బ్రహ్మశ్రీ జోస్యుల సూర్యనారాయణమూర్తిగారు ఎంతో ఆనందిస్తారు.

నిరాకారపరబ్రహ్మపు సాకారతయే శ్రీకృష్ణభగవానుడు. గోపిక జీవుడు. ధ్యానమార్గ సాధనలో మొదట భయంకరమైన శబ్దాలు, తరువాత ఏనుగు, గుఱ్ఱం అరుపులు చివరకు వేణుగానం వినపడి ప్రశాంతస్థితిలో ఆత్మానందం కలుగుతుంది. ఇది ధ్యానయోగం. ఈ కావ్యకథలోని అంతరార్థం ఇదే. ఆస్వాదించి ఆశీర్వదించండి. ఈ కావ్యానికి ముందుమాటలు వ్రాసి అభినందించిన ఆత్మీయ మిత్రులు అధికార భాషాసంఘం అధ్యక్షులు శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారికి, 'తెలుగు కవివల్లభ' 'శ్రీరామరాజ్య కవి' శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారికి హృదయపూర్వక నమస్కారములు. తక్కువ సమయంలో చక్కగా డిటిపి చేసిన వి.యస్.గ్రాఫిక్స్ అధినేత చి॥ బి.వి.రమణకు, ముఖచిత్రాన్ని భావుకతతో ముచ్చటగా తీర్చిదిద్దిన చి॥ ఆమంచి భువనశ్రీకి శుభాశీస్సులు...

**- పాలపర్తి శ్యామలానందప్రసాద్**

# గురువందనం

శ్రీనాథాదికవీంద్రకావ్యములచే సేవల్ కడున్‌గన్న స
న్మానార్హాంధ్రకవిత్వపద్ధతికి సామర్థ్యమ్ముతో నొక్కడై
ఈనాడర్చనసేయు సర్వవిధసాహిత్యక్రియానాథునిన్
శ్రీనర్తించెడి "విశ్వనాథ" కులవార్ధీందున్ సమర్చించెదన్

శిల్పయుతమ్ముగా కవిత చెప్పెడివాడు ధరిత్రి కల్పనా
నల్పవిశిష్టతన్ ప్రజమనమ్ములు దోచినవాడు భాషకై
నిల్పనిభావసంతతులు నిండినవాడు సదాశివున్ హృదిన్
నిల్పెడి "విశ్వనాథ" కులనిర్మలచంద్రుడు మమ్ముగావుతన్

మా మాతామహుడామరాంధ్రకవితామర్మజ్ఞమూర్ధన్యుడీ
భూమిన్ "పిచ్చయశాస్త్రి"నామమున పెంపొందెన్ కవీంద్రుండుగా
ఆమాన్యాత్ముని సత్కృపాగరిమ నాకబ్బెన్ కవిత్వంబు నా
కైమోడ్పుల్‌గొనియాతడున్ గనుత నన్ కారుణ్యదృక్పంక్తితో

భీరుడుగాడు, సాగరగభీరుడు, ప్రాజ్ఞుడు, సంస్కృతాంధ్రల
క్ష్మీరమణుండు మత్‌హృదయసీమ నివాసముసేయుమూర్తి నా
పైరహిజూపువాడు కడుభావుకుడర్హుడు నాదుతండ్రి నా
తోరపుమోడ్పులన్‌గొని సుతోషమనస్కత నన్నుగావుతన్

# పద్మరాగము

దూరపుపల్లె నుండియొకతొయ్యలి గోకుల మేగుదెంచె నా
సారసనేత్రనేత్రయుగచంచలతన్ మెఱుపుల్ గ్రహింపగా
ఆ రమణీ కపోలమృదులారుణరేఖలు సంజగైకొనున్
సౌరది కల్గియున్ ముగుద చాలదు లోకపు తీరునేరగన్ 1

క్రొత్తగ గోకులమ్మునకు కోడలునై అరుదెంచినట్టి. ఆ
పుత్తడిబొమ్మ బిందెగొనిపోయి జలమ్ములుతేర, నచ్చటన్
మత్తనితంబినుల్ స్మితసమంచిత లా వసుదేవసూతిభా
స్వత్తనురూపసంపదను పల్కుచునుండగ నీగతిన్ వినెన్ 2

ఏమని చెప్పుదున్ నిసి నహీనశరత్సమయాచ్ఛకౌముదుల్
నా మదిలోన రేపె తములన్ మురళీరవళీవిలాసముల్
ప్రేమసుధాభరమ్ములయి వీనులబడ్డవి అట్టివేళ, నం
తే మెయి బుల్కలెత్తినవి తిన్నగబోయితి వాని చెంతకున్ 3

ననుగని వెన్నెలల్ గుములనవ్వి సమీపముచేరి చెక్కిలిన్
దననునుచెక్కిలుంచె దనుతామరసంబదికంపమంద, నా
యనుభవమింక చెప్పదగనంచు నొకర్తుక బల్కె వేఱొక
ర్తె నయనముల్ చలింపఁదనలీలను చెప్పెను వెంటవెంటనే 4

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2150**

* * *